# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

శుక్రవారం FRIDAY 31.1.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 236 ‖ వెల (Price) రూ.6.50 | విదియ

శుక్రవారం, సూర్యోదయం: 6-48, సూర్యాస్తమయం: 6-10. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు పుష్య మాసం శుక్ల పక్షం తిథి: విదియ పగలు 1-59 వరకు. నక్షత్రం: శతభిషం తెల్లవారుజామున 4-14 వరకు. వర్జ్యం: పగలు 12-33 నుంచి పగలు 2-03 వరకు. రాహుకాలం: ఉదయం 11-04 నుంచి పగలు 12-29 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 9-05 నుంచి ఉదయం 9-50 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-52 నుంచి పగలు 1-37 వరకు. అమృతకాలం: రాత్రి 9-31 నుంచి రాత్రి 11-00 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline





రెండేండ్ల కాలానికే హెచ్-1బీ

చట్టసభ్యుల ముందుకు అమెరికా హౌజ్ కమిటీ ప్రతిపాదన

› 7



ఉచితాలు వద్దంటూనే హామీలు

రాజకీయ పార్టీల తీరుపై ఆర్బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి

› 9


# కాంగ్రెస్ పోల్.. సెల్ఫ్‌గోల్

## ఈ పాలన మాకొద్దు.. కేసీఆర్ పాలనే ముద్దు

## ఆన్‌లైన్ పోల్‌లో తేల్చిచెప్పిన జనం.. అధికారపార్టీకి మైండ్‌బ్లాక్


**రాష్ట్ర కాంగ్రెస్ అధికారిక హ్యాండిల్‌లో పాలనపై 'రెఫరెండం'**

- ప్రజాపాలన.. ఫాంహౌస్ పాలన.. ఏది కావాలంటూ వెటకారం
- ఎక్స్ వేదికగా ఓటింగ్.. దిమ్మతిరిగేలా సమాధానమిచ్చిన ప్రజలు
- బయటపడిన ప్రభుత్వ వ్యతిరేకత... కామెంట్లలోనూ నిప్పులు
- బాట్, ఫేక్ అకౌంట్లను రంగంలోకి దింపినా మారని ఫలితం
- అయినా అంతిమ తీర్పులో కేసీఆర్ పాలనకే జైకొట్టిన జనం
- రేవంత్‌రెడ్డి పాలనకు వ్యతిరేకంగా ఓటేసిన 67 శాతం మంది
- జాతీయస్థాయిలో భారీ చర్చ.. నష్టనివారణకు నేతల పాట్లు
- సోషల్‌మీడియాలో తాము వీక్ అంటూ పీసీసీ చీఫ్ ముక్తాయింపు
- ఆర్-టీవీ, ఇతర చానళ్ల లైవ్ పోలింగ్‌లోనూ ఇదే తరహా ఫలితం



ఏడాదిలోనే తీవ్ర ప్రజావ్యతిరేకతను మూటగట్టుకున్న కాంగ్రెస్‌కు అడుగడుగునా జనఛీత్కార సంకేతాలు బలంగా అందుతూనే ఉన్నాయి. ఆన్‌లైన్ పోల్ పెట్టి మాయచేద్దామనుకున్న అధికారపార్టీకి జనం జవాబు ఊపిరాడకుండా చేసింది. తమ ప్రజాపాలన ఎలా ఉందో చెప్పాలంటూ పెట్టిన పోల్‌లో కాంగ్రెస్ చెంపచెల్లుమనేలా ప్రజలు సమాధానమిచ్చారు. తెలంగాణ కాంగ్రెస్ అధికారిక ట్విట్టర్ ఖాతాలో గురువారం పాలనకు రెఫరెండం అన్నట్టుగా ఓ పోల్‌ను నిర్వహించారు. 'ఫాంహౌస్ పాలన కావాల్నా? ప్రజల వద్దకు పాలన కావాల్నా' అని ప్రశ్నించగా.. 67 శాతంమంది ప్రజలు తమకు మేలుచేయని 'ప్రజాపాలన'ను నిర్ద్వంద్వంగా తిరస్కరించారు. కేసీఆర్‌ది క్షేత్ర పాలన కాదని, క్షేత్రస్థాయి పాలన అని కుండబద్దలు కొట్టారు. అదే తమకు కావాలని తెగేసి చెప్పారు.

హైదరాబాద్, జనవరి 30 (నమస్తే తెలంగాణ): తమ 420 రోజుల పాలనకు రెఫరెండం అన్నట్టుగా సోషల్‌మీడియాలో కాంగ్రెస్ నిర్వహించిన పోల్.. సెల్ఫ్‌గోల్ అయ్యింది. స్వయంప్రకటిత ప్రజాపాలనను ప్రజలు ఛీత్కరించారు. కేసీఆర్ పాలనే కావాలని నిర్ద్వంద్వంగా తేల్చిచెప్పారు. బుధ, గురువారాల్లో కాంగ్రెస్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఆన్‌లైన్ పోల్ నిర్వహించగా.. 'మీ పాలన మాకొద్దు' అంటూ ముఖం మీద కొట్టినట్టే జనం తీర్పునిచ్చారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎక్స్‌లో అధికారికంగా 'ఐఎన్‌సీ తెలంగాణ' ఖాతాను నిర్వహిస్తున్నది. ఈ హ్యాండిల్ నుంచి బుధవారం సాయంత్రం 4.11 నిమిషాలకు 'తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఎలాంటి పాలన కోరుకుంటున్నారు?' అనే ప్రశ్నను పోస్టు చేసింది. పార్టీల పేర్లేవీ › 6వ పేజీలో




తన అధికారిక ఎక్స్ ఖాతాలో కాంగ్రెస్ నిర్వహించిన పోల్ ఫలితం





జీహెచ్‌ఎంసీ పాలకమండలి భేటీ నుంచి బీఆర్‌ఎస్ కార్పొరేటర్‌ను అరెస్టు చేసి తీసుకెళ్తున్న పోలీసులు.. సమావేశంలో బీఆర్‌ఎస్ నిరసనపై కాంగ్రెస్ సభ్యుల దౌర్జన్యం

# అటు మార్షల్స్.. ఇటు పోలీస్

- బల్దియా భేటీలో ఉద్రిక్తత.. బీఆర్‌ఎస్ గొంతునొక్కిన కాంగ్రెస్
- జీహెచ్‌ఎంసీ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సస్పెన్షన్లు
- బడ్జెట్‌పై చర్చించకుండానే ఆమోదం తెలిపిన మేయర్
- అభివృద్ధిపై ప్రశ్నిస్తే కార్పొరేటర్లను అరెస్టు చేస్తరా?: కేటీఆర్
- కాంగ్రెస్ సర్కార్ నిరంకుశ వైఖరికి నిదర్శనం: హరీశ్‌రావు

హైదరాబాద్ సిటీబ్యూరో, జనవరి 30 (నమస్తే తెలంగాణ): ప్రజా సమస్యల పరిష్కార వేదికను కాంగ్రెస్ అపహాస్యం చేసింది. ప్రతిపక్ష పార్టీ కార్పొరేటర్ల గొంతునొక్కి, జీహెచ్‌ఎంసీ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మార్షల్స్‌తో పాలకమండలి సమావేశం నుంచి బలవంతంగా బయటకు నెట్టేసింది. తోటి మహిళా కార్పొరేటర్లకు నిరసన తెలుపుకునే అవకాశం ఇవ్వకుండా, వారిని మార్షల్స్‌తో బయటకు పంపించిన మేయర్ తీరు చర్చనీయాంశంగా మారింది. జీహెచ్‌ఎంసీ 2025-26 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ ఆమోదంపై గురువారం నిర్వహించిన బల్దియా పాలకమండలి సమావేశం రసాబాసాగా › 6వ పేజీలో

# మరో రైతు ఆత్మహత్య

- అప్పుల భారం మీద పడటంతో మనస్తాపం
- సిద్దిపేట జిల్లాలో అన్నదాత బలవన్మరణం
- రుణమాఫీ కాక ఘణపురం రైతుకు గుండెపోటు

**ఇప్పటికి రాలిన మట్టిపూలు 410**



జగదేవ్‌పూర్, జనవరి 30 : సాగు కలిసి రాక.. చేసిన అప్పులు తీర్చలేక ఓ రైతు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన సిద్దిపేట జిల్లాలో గురువారం చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకా రం.. జగదేవ్‌పూర్ మండలం గొల్లిపల్లికి చెందిన రైతు దొమ్మల చిన్నకిష్టయ్య (50) తనకున్న ఎకరన్నర పొలంతోపాటు మరో ఏడెకరాలు కౌలుకు తీసుకొని పంటలు సాగుచేశాడు. సాగు కలిసి రాకపోవడంతో అప్పులు అధికమయ్యాయి. ఎకరన్నర వరి, ఏడు ఎకరాల పత్తి సాగు కోసం, నిరుడు చిన్నకూతురు వివాహం చేయగా మొత్తం కలిపి › 2వ పేజీలో

# గిరాకీ లేక రియల్టీ బేజార్

# ఉరేసుకున్న బిల్డర్

- ఏడాదిగా రియల్‌ఎస్టేట్ రంగం మందగించడంతో మనస్తాపం
- గుండ్లపోచంపల్లిలో కట్టిన అపార్ట్‌మెంట్లలో అమ్ముడుపోని ఫ్లాట్లు
- ఎనిమిదేండ్లుగా నిర్మాణ రంగంలో రాణిస్తున్న వేణుగోపాల్‌రెడ్డి
- బ్యాంకు రుణాలు, అప్పులు-ఒత్తిడి పెరగడంతో బలవన్మరణం



హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి/కుత్బుల్లాపూర్, జనవరి 30 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం... బిల్డర్లకు స్వర్గధామం. తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుంచి హైదరాబాద్ వళ్లిన చాలా మంది వ్యాపారులు రియల్ ఎస్టేట్ రంగంలో రాణిస్తున్నారు. కానీ ఏడాది కాలంలో రియల్ రంగంలోని స్తబ్ధత బిల్డర్లకు ఊపిరి సలపనీయడం లేదు. ఒకవైపు నిర్మించిన ఆకాశహర్మ్యాలు బోసిపోయి కనిపిస్తుంటే... మరోవైపు తెచ్చిన అప్పులు, గుండె మీద కుంపటిగా మారాయి. చివరకు నిండు ప్రాణాలను బలిగొంటున్నాయి. రాష్ట్రంలో రైతులు, చేనేత కార్మికులు, ఆటో డ్రైవర్లు వరుసగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇప్పుడు రియల్ ఎస్టేట్ రంగంలోనూ బలవన్మరణాలు మొదలయ్యాయి. మేడ్చల్ జిల్లా › 12వ పేజీలో



## నేటి నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు

- తొలి రోజు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం
- 1న బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నిర్మల
- వక్ఫ్ సహా 16 బిల్లులను సభ ముందుంచనున్న సర్కార్

› 7

## హాల్‌టికెట్ లేకుండా పరీక్షకు అనుమతి

- లేటుగా ఫీజు చెల్లించిన 128 మంది
- వారికి ఫర్మిషన్ ఇచ్చిన ఇంటర్‌బోర్డు

› 12

## 7న అసెంబ్లీ?

- కులగణన సర్వే ఆమోదం కోసం ప్రత్యేక సమావేశానికి కసరత్తు
- మార్చిలోనే స్థానిక ఎన్నికలు నిర్వహించే దిశగా చర్యలు

› 12






# పత్తి రైతు కన్నెర్ర

## రెండు రోజుల్లో 2 వేలు ధర తగ్గించడంపై ఆగ్రహం

ధర పెంచాలని ఆందోళన.. రాజీవ్ రహదారిపై ధర్నా



ఒక్కరోజులోనే పత్తి ధరను క్వింటాలుకు రెండు వేలు తగ్గించడాన్ని నిరసిస్తూ పెద్దపల్లి మార్కెట్లో ఆందోళనకు దిగిన రైతులు

› 2

## మిర్చి రేటు పతనం

- నాణ్యమైన మిర్చి క్వింటాలుకు 14 వేలు
- ఖమ్మంలో కనిష్ఠ స్థాయికి జెండాపాట
- నిరుడు తాలు మిర్చికే 14 వేలు ధర!
- ఆందోళన వ్యక్తంచేస్తున్న అన్నదాతలు

## పసుపు ధర నేలచూపు

- దుంపకుళ్లుతో తగ్గిన పంట దిగుబడి
- ఎకరాకు వచ్చింది 15-20 క్వింటాలే
- పట్టించుకోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- నేమ్‌ప్లేట్‌కే పరిమితమైన పసుపు బోర్డు

# 'పాలమూరు'కు పవర్‌కట్!

- మోటర్ల పనితీరు పరిశీలనకు సర్కారు ససేమిరా
- కరెంటు బిల్లులు చెల్లించేందుకూ విముఖత
- బకాయిలిస్తేనే కనెక్షన్.. విద్యుత్తు శాఖ మెలిక
- దిక్కుతోచని స్థితిలో ఇంజినీరింగ్ అధికారులు



హైదరాబాద్, జనవరి 30 (నమస్తే తెలంగాణ): పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం చేస్తున్నది. పంప్‌హౌజ్‌ల్లోని మోటర్ల పనితీరును పరిశీలించేందుకు కూడా ససేమిరా అంటున్నది. విద్యుత్తు బిల్లులను చెల్లించేందుకు విముఖత చూపుతున్నది. మరోవైపు, కల్వకుర్తి పంప్‌హౌజ్‌లోని పంపులు కూడా పూర్తిస్థాయిలో పనిచేయడం లేదు. ఇంకోవైపు, నార్లాపూర్ పంప్‌హౌజ్‌ను, రిజర్వాయర్‌ను వినియోగించుకునే అవకాశమున్నా సర్కారు మాత్రం ఆ దిశగా ఆలోచించడం లేదు. దీంతో ఏంచేయాలో తెలియక ఇరిగేషన్ అధికారులు సతమతమవుతున్నారు. పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లో మొత్తం 4 పంపింగ్ స్టేషన్లు ఉండగా, ఉద్దండాపూర్ మినహా మిగతా మూడు ఇప్పటికే సిద్ధమయ్యాయి. నార్లాపూర్ పంపింగ్ స్టేషన్ 145 మెగావాట్ల సామర్థ్యంతో 8 పంపులు, ఏదుల పంపింగ్‌స్టేషన్‌లో 9, వట్టెం పంపింగ్ › 12వ పేజీలో

## సిద్దిపేటలో 124 ఎకరాల భూసేకరణ

- ఇండస్ట్రియల్ పార్క్ కోసం నోటిఫికేషన్
- హుస్నాబాద్, అక్కన్నపేటల్లో ఏర్పాటు
- హైదరాబాద్ పరిసరాల్లో కారిడార్ల దెబ్బ
- లగచర్లలో ఇంకా భయంనీడన గిరిజనం

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పల్లెల్లో కంటి మీద కునుకు లేకుండా పోయింది. భూసేకరణ పేరిట ఇప్పటికే పలు గ్రామాల ప్రజలు పోరుబాటలో ఉండగా, తాజాగా సిద్దిపేట జిల్లాలో మరో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు ప్రభుత్వం రంగం సిద్ధంచేసింది. ఈ మేరకు 124 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కోసం తాజాగా జీవోను విడుదల చేసింది. ఆయా భూముల్లో అప్పుడే ని'బంధనాలు' విధించింది. ఎలాంటి పనులు చేపట్టవద్దని, అమ్మకాలు, కొనుగోళ్లపై నిషేధం విధించింది. దీంతో అక్కడి రైతుల్లో అలజడి మొదలైంది. › 2



## మా పొలాలు మాగ్గావాలె

- గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు సర్వేను అడ్డుకున్న గిరిజన రైతులు
- పోలీసు పహారా మధ్య అధికారుల రెండో దఫా సర్వే
- మా గోడు వినండి.. మా ప్రాణాలు తీయకండి సారూ..
- అధికారుల కాళ్లావేళ్లా పడిన సాకిబండతండా మహిళలు
- వెనుదిరిగిన అధికారులు.. రైతులకు అండగా బీఆర్‌ఎస్

› 2



హామీలు ఎగవేస్తున్న కాంగ్రెస్‌కు సద్బుద్ధి ప్రసాదించాలని కోరుతూ మహబూబ్‌నగర్‌లో గాంధీ విగ్రహానికి వినతిపత్రి అందజేస్తున్న మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్, నేతలు

## కాంగ్రెస్‌కు సద్బుద్ధినివ్వు మహాత్మా!

**420 హామీల మోసంపై గాంధీ విగ్రహాలకు బీఆర్‌ఎస్ వినతులు**

420 హామీలిచ్చి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. 420 రోజులు గడిచినా వాటిని నెరవేర్చలేదని బీఆర్‌ఎస్ విమర్శించింది. కోతల, ఎగవేతల కాంగ్రెస్‌కు మంచి బుద్ధిని ప్రసాదించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా గాంధీ విగ్రహాలకు బీఆర్‌ఎస్ నాయకులు వినతిపత్రాలు సమర్పించారు. ఇప్పటికైనా ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్ ఆపాలని, తానిచ్చిన హామీలు, గ్యారెంటీలను అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని నాయకులు హితవు పలికారు. › 3

# రైతులను ఓదార్చితే మీకేం బాధ?

- అనుమతులు ఇవ్వకపోయినా అధ్యయనం ఆగదు
- నిరాశ, నిస్పృహలతోనే అన్నదాత ఆత్మహత్యలు
- రుణమాఫీ, రైతుబంధు, మద్దతు ధర లేక ఆక్రందన
- గాలి మాటలు, ఢిల్లీకి మూటలు తప్ప ఒరిగిందేంది?
- అబద్ధాలు చెప్పే కాంగ్రెస్ నేతలు గాంధీకి వారసులా?
- రైతు అధ్యయ కమిటీ అధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి ఫైర్



హైదరాబాద్, జనవరి 30 (నమస్తే తెలంగాణ): దేశానికి అన్నం పెట్టే రైతు ఆపదలో ఉంటే, వారికి బీఆర్‌ఎస్ ధైర్యం చెప్తే కాంగ్రెస్ పార్టీకి వచ్చిన నొప్పేమిటని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ రైతు అధ్యయన కమిటీ అధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మండిపడ్డారు. బీఆర్‌ఎస్ అధ్యయన కమిటీ గురువారం వరంగల్ జిల్లా తలారిగూడ పర్యటనకు వెళ్లాల్సి ఉన్నదని, అయితే, పోలీసులు అనుమతించలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. తమ అధ్యయనానికి ప్రభుత్వ అనుమతి అవసరం లేదని, అనుమతి ఇవ్వనంత మాత్రాన అధ్యయనం ఆగిపోదని స్పష్టంచేశారు. పోలీస్ కంట్రోల్ సెంటర్ నుంచి పోలీస్ పాలన నడుస్తున్నదని విమర్శించారు. తెలంగాణభవన్‌లో గురువారం ఆయన అధ్యయన కమిటీ › 6వ పేజీలో

# లక్ష కోట్ల బిల్లులు పెండింగ్

- మహారాష్ట్ర బీజేపీ సంకీర్ణ సర్కారుపై విమర్శలు
- 5 నుంచి సమ్మెకు దిగుతామని కాంట్రాక్టర్ల హెచ్చరిక
- బీజేపీ గురివింద నీతి.. ఇక్కడ బీఆర్‌ఎస్‌పై విమర్శలు

› 7